




TGTEL/25/A31

# నేటి దిక్సూచి

తెలుగు దిన పత్రిక








ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :166 ఎడిటర్ పి. అలివేలు పేజీలు : 04, వెల. 2రూ/ సోమవారం- 13 - జులై- 2026


### వయనాడ్‌ను రాజకీయ మనుగడ కోసమే

# వాడుకుంటున్నారు'

- రాహుల్‌పై బీజేపీ ఫైర్- విదేశాల్లో కుట్రలు చేస్తున్నారంటూ ఆరోపణ
- కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ ఫైర్
- వయనాడ్ కొండచరియల ఘటన తర్వాత రాహుల్ అక్కడికి వెళ్లలేదని విమర్శలు
- రాజకీయ లబ్ధి కోసమే వయనాడ్‌ను వాడుకుంటున్నారని ఆరోపణలు



ఢిల్లి : కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాపై భారతీయ జనతా పార్టీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించింది. కేరళలోని వయనాడ్‌లో ఇటీవల జరిగిన కొండ చరియలు విరిగిపడిన ఘటనలో బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు ఇద్దరూ వెళ్లలేదని ఆరోపించింది. జులై 7న కేరళలోని వయనాడ్ జిల్లాలో అనక్కంపోయిల్- మెప్పాడి ట్విన్ ట్యూబ్ టన్నెల్ ప్రాజెక్ట్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా- ప్రస్తుతం వయనాడ్ లోక్‌సభ ఎంపీగా ఉన్న ప్రియాంక గాంధీ వాద్రా,

### ఏపీలో బుల్లెట్ రైలు - అమరావతి TO హైదరాబాద్ కేవలం 70 నిమిషాల్లో



- బుల్లెట్ రైలులో హైదరాబాద్ నుంచి అమరావతికి 70 నిమిషాల్లో చేరుకోవచ్చు
- దేశవ్యాప్తంగా మరో 7 బుల్లెట్ రైలు కారిడార్లను మంజూరు - కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటన

అమరావతి : బుల్లెట్ రైలులో హైదరాబాద్ నుంచి అమరావతికి 70

### ఇండియా కూటమిలో ట్విస్ట్..

# టీవీకేతో పొత్తుకు స్టాలిన్ ససేమిరా

- తమిళనాడులో ఇండియా కూటమిలో విభేదాలు మరింత బయటపడుతున్నాయి.
- ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని టీవీకేతో చేతులు కలిపేందుకు డీఎంకే విముఖత చూపుతోంది.



ఢిల్లి : తమిళనాడులో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఆ రాష్ట్రంలోని ఇండియా కూటమిలో విభేదాలు మరింత బయటపడుతున్నాయి. సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో చేతులు కలిపేందుకు ద్రవిడ మున్నేట్ర కళగం(డీఎంకే) విముఖత చూపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న పార్టీలు.. జాతీయ స్థాయిలో మాత్రం కూటమిలో భాగస్వాములుగా కొనసాగవచ్చని విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ సూచించారు. దీనికి కాంగ్రెస్ మద్దతు తెలుపగా.. డీఎంకే మాత్రం ససేమిరా అంటోంది. ఈ సందర్భంగా డీఎంకే ఎంపీ గణపతి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొమ్మిదేళ్లుగా మాతో ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు టీవీకేకు మద్దతిస్తోంది. ఇది వెన్నుపోటుతో సమానం. మంత్రి పదవుల కోసమే కాంగ్రెస్ డీఎంకేను వదిలేసింది. ఇప్పుడు వీసీకేను మధ్యవర్తిగా మిగతా..2లో

### రైతన్నల కోసం ఎంత రక్తమైనా ధారపోయడానికి సిద్ధమే..



- సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబాద్, జులై 12 : సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నల కోసం నీళ్లు అడిగితే తమపై ఆరోపణలు చేస్తారా అని ధ్వజమెత్తారు. అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ పోస్టు పెట్టారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణ అభివృద్ధికి ఏం చేసిందని ప్రశ్నించారు. తెలంగాణ కోసం కొట్లాడిన పిల్లలను ఎన్‌కౌంటర్లు చేశారని దుయ్యబట్టారు. 1952లో ఏడుగురు యువకులను కాల్చిచంపింది కాంగ్రెస్ సర్కార్ కాదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. 1969లో 369 మందిపై

### నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే

# ఊరుకునేది లేదు

- నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం
- దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్
- కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా



మిగతాది 2లో

హైదరాబాద్: మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. ఎన్ డీఎస్ ఏ నివేదికే ఆధారం అంటున్న ప్రభుత్వం దాని విశ్వాసనీయత ఏపాటిదో తెలుసుకోవాలని హితావు పలికారు. 31 నెలలుగా ముఖ్యమంత్రిగా పని చేసినా రేవంత్ రెడ్డికి ఇంకా విషయం పరిజ్ఞానం పెరగలేదన్నారు. మొన్నటి వరకు నిపుణులుగా భావించిన ఇంజనీర్లే నేడు కిలేడి వాళ్లుగా కనిపిస్తున్నారా అని హరీశ్ రావు ప్రశ్నించారు. రైతుల కోసం నీళ్లు అడిగితే సీఎం తమ రక్తం అడుగుతున్నారని అయినా సరే తమ రక్తం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదు : నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు.

### ఆ రెండు పార్టీలు 'రక్త కన్నీరు' నాగభూషణాన్ని మించి జీవిస్తున్నాయి..

## బండి సంజయ్ సెటైర్లు



- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు.
- కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు.

హైదరాబాద్, జులై 12 : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. 'కాంగ్రెస్ డైరెక్షన్.. బీఆర్ఎస్ యాక్షన్ మూవీ.. రక్త కన్నీరు-2' అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు రెండు పార్టీల నేతలు రక్తకన్నీరు సినిమా చూపిస్తున్నారని విమర్శించారు. 'రక్త కన్నీరు' నాగభూషణాన్ని మించి నటనలో జీవిస్తున్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. బీఆర్ఎస్ కాళేశ్వరం పేరుతో మిగతా..2లో

# భారత ఆర్చరీ టీమ్ కు సీఎం చంద్రబాబు అభినందనలు



- ఆర్చరీ ప్రపంచకప్‌లో రజత పతకం గెలిచిన భారత మహిళల జట్టు
- జట్టు సభ్యులకు ఏపీ సీఎం చంద్రబాబు, క్రీడా మంత్రి అభినందనలు
- ఏపీ బిడ్డ జ్యోతి సురేఖపై చంద్రబాబు ప్రత్యేక ప్రశంసలు
- ఎపెక్స్ 2036 ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్న ముఖ్యమంత్రి
- క్రికెటర్ క్రాంతి గౌడ్‌ను అభినందించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

అమరావతి: మాడ్రిడ్‌లో జరిగిన ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-4లో మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో రజత పతకం సాధించిన భారత జట్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. జట్టు సభ్యులైన జ్యోతి సురేఖ వెన్నం, పృథికా ప్రదీప్, చికిత తానిపర్తిలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా..2లో

### వ్యక్తిగత జీవితంలో ఎన్నో కష్టాలు.. జానకమ్మను తలచుకుని కదిలిపోయిన ఇళయరాజా



- ప్రముఖ గాయని ఎస్. జానకి మృతిపై ఇళయరాజా తీవ్ర భావోద్వేగం
- జానకమ్మ మరణవార్త తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్న ఇళయరాజా
- వ్యక్తిగత జీవితంలో ఆమె భరించలేని దుఃఖాన్ని మోశారని ఆవేదన
- తన అంచనాలను మించి పాడే అంకితభావం ఆమె సొంతమని వెల్లడి
- ఆమె స్థానం భర్తీ చేయలేనిదని, మరో గాయని ఆమెతో పోల్చలేనిదని వ్యాఖ్య

ఢిల్లి : ప్రముఖ గాయని ఎస్. జానకి మృతి పట్ల దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజా తీవ్ర భావోద్వేగంతో నివాళులర్పించారు. ఆమె మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటని పేర్కొన్నారు. తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పంచుకున్న ఆయన, జానకమ్మ మరణవార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురిచేసిందని అన్నారు. భారతీయ సంగీత ప్రపంచం తన అత్యంత ప్రతిభావంతులైన స్వరాలలో ఒకదాన్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా..2లో

### వియత్నాం ప్రమాద బాధితుల మృతదేహాల తరలింపు ప్రక్రియ ముమ్మరం



- వియత్నాంలో జరిగిన బోటు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు మృతిచెందిన విషయం తెలిసిందే.
- వారి భౌతికకాయాలను వీలైనంత త్వరగా స్వస్థలాలకు చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు.

అమరావతి, జులై 12 : వియత్నాంలో జరిగిన బోటు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు మృతిచెందిన విషయం తెలిసిందే. వారి భౌతికకాయాలను

### ముంబై వెళ్లి పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన

# సీఎం చంద్రబాబు...

- భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ముంబయి ఆసుపత్రిలో పవన్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు
- పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి
- మూడున్నర గంటల పాటు సాగిన సంక్లిష్టమైన శస్త్రచికిత్స
- సినిమా షూటింగుల్లో అయిన పాత గాయాలతో బాధపడుతున్న పవన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ముంబై వెళ్లి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్, ప్రస్తుతం ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కొద్దిసేపటి క్రితం ఆసుపత్రికి చేరుకున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నారాయణ కూడా పాల్గొన్నారు. మిగతా..2లో

### సీఆర్డీఏ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం ఊరట



- సీఆర్డీఏ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం ఊరట కల్పించింది.
- ట్రంకు రోడ్ల నిర్మాణంలో నివాసాలను కోల్పోయిన నిర్వాసిత కుటుంబాల జీవన భృతి రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది.

అమరావతి, జులై 12 : సీఆర్డీఏ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం ఊరట కల్పించింది. ట్రంకు రోడ్ల నిర్మాణంలో నివాసాలను కోల్పోయిన నిర్వాసిత కుటుంబాల జీవన భృతి మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## ముంబై వెళ్లి పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు...

పవన్ కల్యాణ్ చాలాకాలంగా భుజం నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. సినిమా షూటింగుల సమయంలో అయిన పాత గాయాలు ఇప్పుడు తీవ్రం కావడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలి ఎన్నికల ప్రచార సమయంలో కూడా తీవ్రమైన నొప్పిని భరిస్తూనే ఆయన కూటమి తరఫున ప్రచారం నిర్వహించారు. ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో వైద్యుల బృందం పవన్ కల్యాణ్‌కు సుమారు మూడున్నర గంటల పాటు శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. ఇటీవలే సైనస్ సమస్యకు కూడా ఆయన ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసిందే. తాజాగా భుజం శస్త్రచికిత్స అనంతరం పవన్ కల్యాణ్ కోలుకుంటున్నారు.

## భారత ఆర్చరీ టీమ్ కు సీఎం చంద్రబాబు అభినందనలు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ బిడ్డ జ్యోతి సురేఖ వెన్నం అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తుండటం మాకు గర్వకారణం. ఆమె మన రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. 'ఏపెక్స్ 2036' ద్వారా జ్యోతి సురేఖ వంటి మరెందరో ఛాంపియన్లను తీర్చిదిద్దుతాం. భారత జట్టు మరిన్ని విజయాలు సాధించాలి" అని ఆకాంక్షించారు. రాష్ట్ర క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా భారత మహిళల ఆర్చరీ జట్టును అభినందించారు. సెమీ ఫైనల్స్‌లో దక్షిణ కొరియాను ఓడించి ఫైనల్‌కు చేరడం గొప్ప విజయమని, రజత పతకం గెలవడం భారత ఆర్చరీ ప్రతిభకు నిదర్శనమని అన్నారు. మరోవైపు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసి లార్డ్స్ ఆనర్స్ బోర్డ్‌పై స్థానం సంపాదించిన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచిన క్రాంతి గౌడ్‌ను అభినందించారు. ఆమె అద్భుత ప్రదర్శనతో దేశం గర్వపడేలా చేసిందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఏపీలో బుల్లెట్ రైలు - అమరావతి TO హైదరాబాద్ కేవలం 70 నిమిషాలే

బెంగళూరుకు 2.35 గంటలు, పుణెకు 123 నిమిషాలు, చెన్నైకు 3 గంటల్లో చేరుకోవచ్చన్నారు. దేశీయంగా సాంకేతిక రంగం సరికొత్త ఆవిష్కరణలతో దూసుకుపోతోందని, వికసిత భారత్-2047 స్వప్నాన్ని సాకారం చేయడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐటీ, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, రైల్వే రంగాలు విప్లవాత్మక పురోగతి సాధిస్తున్నాయని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లో 'వికసిత్ భారత్-2047- సాంకేతికత పాత్ర' అంశంపై ఐటీ పరిశ్రమ వర్గాలతో మంత్రులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. 'ముంబయి-అహ్మదాబాద్ మధ్య మొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టు నిర్మాణం అత్యంత వేగంగా సాగుతోంది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా మరో 7 బుల్లెట్ రైలు కారిడార్లను మంజూరు చేశారు. ఇందులో 3 హైదరాబాద్ దక్కించుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, పుణె నగరాలకు బుల్లెట్ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. హైదరాబాద్ నుంచి అమరావతికి 70 నిమిషాలు, బెంగళూరుకు 2.35 గంటలు, పుణెకు 123 నిమిషాలు, చెన్నైకు 3 గంటల్లోనే చేరుకోవచ్చు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్‌లో రూ.880 కోట్లు దక్కాయి' అని వివరించారు. అమరావతి మీదుగానే హైస్పీడ్ రైల్ కారిడార్ : బుల్లెట్ రైళ్లు పరుగులు పెట్టేందుకు నిర్మించనున్న హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ రాజధాని అమరావతి మీదుగానే వెళ్లనుంది. అమరావతికి కొంత దూరంలో రావెల వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనుండగా దానికి ఆనుకొని హైస్పీడ్ రైల్ కారిడార్ ఎలైన్‌మెంట్ ఉండాలని కొంతకాలం క్రితం సీఎం చంద్రబాబు సూచించారు. ఈ మేరకు ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ తయారీకి నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ సిద్ధమైంది. అయితే విమానాశ్రయానికి ఆనుకొని ఎలైన్‌మెంట్ ఖరారు చేస్తే ఆ కారిడార్ రాజధాని నగరానికి, విజయవాడకు దూరమైపోతుంది. విమానాశ్రయం సమీపం నుంచి గుంటూరు వైపు వెళ్లాల్సి ఉంటుందని గుర్తించారు. దీంతో రాజధాని నగరానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో మొదట నిర్దేశించినట్లు అమరావతి మీదుగానే కారిడార్ వెళ్లేలా ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సూచించింది. 760.09 కిలోమీటర్లు, 18 స్టేషన్లు : హైదరాబాద్-అమరావతి-చెన్నై కారిడార్ తెలంగాణ, ఏపీ, తమిళనాడుల్లో కలిపి మొత్తం 760.09 కిలోమీటర్లు ఉంటుంది. 18 స్టేషన్లు నిర్మిస్తారు. తెలంగాణలో 180.32 కిలోమీటర్లు కాగా, హైదరాబాద్, శంషాబాద్, భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి వద్ద స్టేషన్లు నిర్మిస్తారు. ఏపీలో 518.54 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. ఇందులో దాచేపల్లి మొదటి స్టేషన్ అవుతుంది. ఆ తర్వాత అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, తిరుపతి స్టేషన్లు నిర్మిస్తారు.

## రైతన్నల కోసం ఎంత రక్తమైనా ధారపోయడానికి సిద్ధమే..

తూటాల వర్షం కురిపించారని మండిపడ్డారు. మలిదశ పోరాటంలో వేయిమందిని బలితీసుకున్నారని ఆరోపించారు. అన్నదాతలకు నీళ్లు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు. రైతన్నల కోసం ఎంత రక్తమైనా ధారపోయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నీళ్లలో నిప్పులు పుట్టించి జలసాధన పోరాటాలు చేశారని తెలిపారు. తెలంగాణలో ఎండిపోతున్న పొలాలకు వెంటనే నీరు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదు

కన్నెపల్లి పంప్‌హౌస్ కటిక నొక్కమంటే విపక్షాల కంఠం నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల మీద ఉన్న శ్రద్ధ రైతుల పంటల మీద లేదన్నారు. మేడిగడ్డ మీద సీఎం రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అవాస్తవాలని విమర్శించారు. సీఎంగా 31 నెలలు పూర్తయినా, కాళేశ్వరంపై రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా చేశారు. కరవు సమస్యను జఠిలం చేయొద్దు : నీళ్లు ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజినీర్లు చెప్తున్నారన్న హరీశ్‌రావు మేడిగడ్డ వద్ద కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని ఇంజినీర్లు చెప్పారని తెలిపారు. రూ.8.50 కోట్లతో కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని, వాస్తవాలు మాట్లాడిన వారిని జైలులో పెడతానంటూ భయపెడుతున్నారని, ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద హైదరాబాద్ సహా అనేక జిల్లాలు ఆధారపడ్డాయని పేర్కొన్నారు. ఎల్లంపల్లి మీద ఆధారపడి రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం పని చేస్తోందని అన్నారు. రాజకీయాలకు పోయి కరవు సమస్యను జఠిలం చేయొద్దని సూచించారు. ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులు : బీఆర్ఎస్ పదేళ్లలో కొత్తగా 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందని, మహబూబ్‌నగర్ జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని తెలిపారు. కల్వకుర్తికి నీళ్లు తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నులు మాత్రమేనని, 2023 నాటికి ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులకు పెరిగిందని వెల్లడించారు. రాజ్‌కుమార్‌కు, సీఎంకు మధ్య తేడా లేదు : సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. హిట్లర్ తనకు ఆదర్శమని ఇప్పటికే రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. చెప్పేందుకు విషయం లేకనే రేవంత్ రెడ్డి బూతులకు దిగారని, జారుడుబండపై ఉన్నందునే రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని అన్నారు. షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన రాజ్‌కుమార్‌కు, సీఎంకు మధ్య తేడా లేదని విమర్శించారు. షాబాద్ ఘటనపై రేవంత్ రెడ్డి ఇప్పటికీ స్పందించలేదని, ప్రశ్నించిన వాళ్ల రక్తం పారిస్తానని సీఎం అంటున్నారని ఆరోపించారు. "నా పుట్టుక, చావు అంత బీఆర్ఎస్ పార్టీలోనే. నేను ఈటల రాజేందర్‌ను కలవక కొన్నేళ్లు అవుతోంది. రేవంత్ రెడ్డి అల్లుడే ఆంధ్ర వ్యక్తి. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ నడుస్తోందని మోదీ, అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ అవినీతిపై కేంద్రం ఎందుకు విచారణ చేపట్టడం లేదు"

## ఇండియా కూటమిలో ట్విస్ట్.. టీవీకేతో పొత్తుకు స్టాలిన్ ససేమిరా



వాడుకుంటూ మళ్లీ డీఎంకేను ఒప్పించే ప్రయత్నం చేస్తోంది' అని వ్యాఖ్యానించారు. కేరళ, బెంగాల్ తరహా రాజకీయాలు తమిళనాడులో పనికిరావని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుతం.. తమిళనాడులో టీవీకే మూడో ప్రధాన రాజకీయ పార్టీగా అధికారంలోకి వచ్చిందని, దీంతో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపో యాయన్నారు. అంతేకాకుండా.. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఒక్క ఎంపీ కూడా లేని టీవీకేను ఇండియా కూటమిలో భాగంగా పరిగణించాలా అనే అంశంపైనా చర్చించాల్సిన అవసరముందని రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. అయితే.. బీజేపీ మాత్రం ప్రాంతీయ పార్టీల బలహీనతకే ప్రయత్నిస్తోందని, అందువల్ల సిద్ధాంతపరంగా బీజేపీయే డీఎంకేకు ప్రధాన ప్రత్యర్థిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇక.. డీఎంకే-కాంగ్రెస్ మధ్య ఏర్పడిన విభేదాలు ఇంకా సద్దుమణగలేదని, ఇరు పార్టీల మధ్య సంబంధాలు బలపడేందుకు మరింత సమయం పడుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ తమను వదులుకోవడం ద్వారా అది ఇండియా కూటమికే నష్టం చేకూరుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు.

# సీఆర్డీఏ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం ఊరట

మొదటి పేజి తరువాయి




రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది. 12 నెలల పాటు నెలకు రూ.10 వేల జీవన భృతి అందించనుంది. ఇంటి అద్దెతో కలిపి జీవన భృతి చెల్లింపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఏపీసీఆర్డీఏ చర్చల విధానంలో సవరణలు చేసింది. జులై 7వ తేదీన జరిగిన 63వ ఏపీసీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. సవరించిన జీవన భృతి అమలు చేయాలని ఏపీసీఆర్డీఏ కమిషనర్‌కు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ల్యాండ్ పూలింగ్ రైతులకు రుణమాఫీ అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజధానిలో రెండో దశలో ల్యాండ్ పూలింగ్ రైతులకు ఏపీ సర్కార్ యాన్యుటీ పెంచింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. జరీబు భూములకు ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.60 వేలకు పెంచింది. 2024 జూన్ 12వ తేదీ తర్వాత ఒప్పందం చేసిన రైతులకు వర్తిస్తుందని స్పష్టం చేసింది. పదేళ్ల పాటు యాన్యుటీ చెల్లింపులు చేయాలని నిర్ణయించింది. జ=ణాా ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణ చేసింది. రూ.10 వేల చొప్పున మెట్ట, జరీబు భూముల యాన్యుటీని ఏపీ సర్కార్ పెంచింది. గుంటూరు, పల్నాడు జిల్లాల 7 గ్రామాల్లో డెట్ వేవర్ స్కీమ్‌కు ఏపీ సర్కార్ ఆమోదం తెలిపింది. ఏపీసీఆర్‌డీఏ కమిషనర్‌కు రుణమాఫీ అమలు అధికారాలను ఏపీ సర్కార్ కల్పించింది. ల్యాండ్ పూలింగ్ పరిధిలోని రైతుల వ్యవసాయ రుణాల మాఫీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రుణమాఫీ అమలుకు ప్రత్యేక కార్యాచరణ మార్గదర్శకాలను ఏపీసీఆర్‌డీఏ రూపొందించనుంది. 06-01-2026 నాటికి ఉన్న వ్యవసాయ రుణాలకే అర్హత కల్పించాలని స్పష్టం చేసింది. ఏపీసీఆర్‌డీఏ చట్టం సెక్షన్ 55(4) తొలి నోటిఫికేషన్ తేదీనే కట్-ఆఫ్‌గా నిర్ణయం తీసుకుంది. తాజాగా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్-148ను ఏపీ సర్కార్ జారీ చేసింది. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి రూ.1,122.86 కోట్ల ప్రాజెక్టులకు ఏపీ సర్కార్ ఆమోదం తెలిపింది. మున్సిపల్ బాండ్ల ద్వారా రూ.1,010.58 కోట్లు సమీకరించనుంది. పూల్డ్ మున్సిపల్ బాండ్ ఇష్యూ ఫ్రేమ్‌వర్క్‌కు సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. పట్టణాభివృద్ధి నిధుల సమీకరణకు మార్కెట్ ఆధారిత విధానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ను పూల్డ్ మున్సిపల్ బాండ్ కార్యక్రమానికి ప్రోగ్రామ్ మేనేజర్‌గా నియమించింది. మర్చంట్ బ్యాంకర్ ఎంపికకు స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేసింది. బాండ్ జారీకి ముందు పాల్గొనే పట్టణ స్థానిక సంస్థలకు క్రెడిట్ రేటింగ్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ లేకుండానే బాండ్ జారీ ప్రక్రియ చేయాలని నిర్ణయించింది. బాండ్ రుణాల చెల్లింపు బాధ్యత పూర్తిగా సంబంధిత పట్టణ స్థానిక సంస్థలదేనని తేల్చిచెప్పింది. ఈ క్రమంలోనే పట్టణ మౌలిక వసతుల ప్రాజెక్టులకు ప్రత్యామ్నాయ నిధుల సమీకరణపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ మేరకు ఏపీ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

# వియత్నాం ప్రమాద బాధితుల మృతదేహాల తరలింపు ప్రక్రియ ముమ్మరం

మొదటి పేజి తరువాయి



వీలైనంత త్వరగా స్వస్థలాలకు చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, ఈ కష్టసమయంలో ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. దివంగత రవితేజ (హిందూపురం), శ్రీధర్ (కడప), జయలక్ష్మి (మచిలీపట్నం)ల భౌతికకాయాలకు సంబంధించి వియత్నాం ప్రభుత్వం, అక్కడి భారత రాయబార కార్యాలయం (ఎంబసీ) అధికారిక లాంఛనాలను పూర్తి చేస్తున్నాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. అన్ని అనుమతులు లభించిన అనంతరం మృతదేహాలు ఈ రాత్రికి వియత్నం రాజధాని హనోయికి చేరుకుంటాయని వివరించారు. మృతులతో పాటు అక్కడ చిక్కుకున్న మిగిలిన తెలుగువారిని కూడా తీసుకొచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా పూర్తి చేస్తున్నామని వివరించారు.

హైదరాబాద్ విమానాశ్రయానికి తరలించేందుకు ఏర్పాట్లు..

సోమవారం (జులై 13) నాటికి భారత ఎంబసీ అధికారులు ఎయిర్‌లైన్స్, డాక్యుమెంటేషన్ ప్రక్రియలను పూర్తి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ తెలిపారు. అనంతరం భౌతికకాయాలను హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తారని పేర్కొన్నారు. విమాన ప్రయాణ షెడ్యూల్ ఖరారుతో పాటు స్వదేశానికి తరలింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు విదేశాంగ శాఖ, పౌర విమానయాన శాఖ, భారత రాయబార కార్యాలయం నిరంతరం సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

### 'ఈ-కేర్' పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలి..

హైదరాబాద్ విమానాశ్రయంలో భౌతికకాయాలను అప్పగించేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వ 'ఈ-కేర్' పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ స్పష్టం చేశారు. ఈ మేరకు మృతుల కుటుంబ సభ్యులు భౌతికకాయాన్ని స్వీకరించే వ్యక్తి పేరు, మొబైల్ నంబర్, ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఫొటో ఐడీ) వివరాలను అత్యవసరంగా అందించాలని కోరారు. ఈ వివరాలను ఆంధ్రప్రదేశ్ భవన్ బృందం వెంటనే వియత్నాంలోని భారత ఎంబసీకి పంపి, తదుపరి ఏర్పాట్లను పర్యవేక్షిస్తుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ అంశంపై ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులకు ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఏపీ భవన్, ఎంబసీ అధికారులతో నిత్యం సీఎంవో సంప్రదింపులు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# వ్యక్తిగత జీవితంలో ఎన్నో కష్టాలు.. జానకమ్మను తలచుకుని కదిలిపోయిన ఇళయరాజా

మొదటి పేజి తరువాయి



జానకి వ్యక్తిగత జీవితంలోని విషాదాలను గుర్తుచేసుకుంటూ ఇళయరాజా కదిలిపోయారు. "ప్రియమైన గాయని జానకమ్మ మరణవార్త విని తీవ్రంగా కలత చెందాను. ఇది దిగ్భ్రాంతికరమైన, హృదయవిదారకమైన వార్త. ఆమె తన వ్యక్తిగత జీవితంలో భరించలేని దుఃఖాన్ని మోశారు, ఎన్నో బాధాకరమైన అనుభవాలను ఎదుర్కొన్నారు. తన సంగీతంతో కోట్లాది మందికి ఆనందాన్ని పంచిన ఆమె, నిజ జీవితంలో అన్ని కష్టాలను అనుభవించడం గురించి ఆలోచిస్తుంటే చాలా బాధగా ఉంది," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జానకితో తనకున్న సుదీర్ఘ వృత్తిపరమైన అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆమెలోని అంకితభావాన్ని కొనియాడారు. రికార్డింగ్ స్టూడియోలో తాను ఒక పాటలో ఏదైనా ప్రత్యేకమైన భావవ్యక్తీకరణను ఆశించినప్పుడు, అది పరిపూర్ణంగా వచ్చే వరకు జానకమ్మ ఏమాత్రం అలసట లేకుండా సాధన చేసేవారని ఇళయరాజా గుర్తుచేసుకున్నారు. తాను ఆశించిన స్థాయికి పాట చేరే వరకు ఆమె విశ్రమించేవారు కాదని, పరిపూర్ణత కోసం ఆమె పడే తపనే ఆమెను అసాధారణమైన కళాకారిణిగా నిలబెట్టిందని వివరించారు. "ప్రతి పాటలో నేను కోరుకున్న సంగీత భావాన్ని తీసుకురావడానికి ఎంతగానో కష్టపడతాను. జానకమ్మ కూడా అంతే పట్టుదలతో నా అంచనాలకు మించి ఆ పాటను పరిపూర్ణంగా తీర్చిదిద్దేవారు. చాలా సందర్భాల్లో ఆమె నా అంచనాలను కూడా మించిపోయారని చెప్పగలను" అని ఇళయరాజా అన్నారు. ఆమెతో మరే గాయనినీ పోల్చలేమని, ప్రతి ప్రదర్శనలో భావోద్వేగం, సాంకేతిక పరిపూర్ణత, అంకితభావాన్ని అరుదైన కలయికతో ఆమె ప్రదర్శించేవారని తెలిపారు. జానకమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, సంగీత ప్రియుల తరతరాలు ఆమె మరపురాని పాటలను, ఆమె మిగిల్చిన శాశ్వత వారసత్వాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటాయని ఇళయరాజా తన నివాళిని ముగించారు.

# వయనాడ్‌ను రాజకీయ మనుగడ కోసమే వాడుకుంటున్నారు'

మొదటి పేజి తరువాయి



ప్రాతినిథ్యం వహించిన రాహుల్ గాంధీ ఇద్దరూ బాధిత కుటుంబాల్ని పరామర్శించేందుకు వెళ్లలేదని విమర్శించారు. 'సోషల్ మీడియాలో ఒక సంతాప సందేశం పోస్ట్ చేయడం తప్ప బాధితుల వద్దకు వెళ్లి వారిని ఓదార్చే ప్రయత్నం కూడా చేయలేదు. మీరు రాజకీయ పర్యటకులు మాత్రమే. ప్రజలకు అవసరమైన సమయంలో కనిపించరు. అందుకే మీరు పార్ట్ టైమ్ రాజకీయ నాయకులు. ఇది నిజంగా సిగ్గుచేటు' అని తుహిన్ సిన్హా వ్యాఖ్యానించారు. వయవాడ్‌ను గాంధీ కుటుంబం కేవలం తమ రాజకీయ మనుగడ కోసం, రాజకీయ అవసరాల కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. 2024 జులైలో వయనాడ్‌లో జరిగిన భారీ కొండ చరియల విపత్తులో వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను కూడా ఆయన ప్రస్తావించారు. అప్పట్లో కూడా రాహుల్ గాంధీ ఆలస్యంగా అక్కడికి వెళ్లారని, ఇప్పుడు మరోసారి ప్రజలు కష్టాల్లో ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని విమర్శించారు.

### వయనాడ్‌లో రాహుల్ గాంధీ అసలేం చేశారు?

రాహుల్ 2019లో వయనాడ్ నుంచి ఎంపీగా ఎన్నికై, తర్వాత రాయ్‌బరేలీ నుంచి గెలిచిన వెంటనే వయనాడ్‌ను వదిలేశారని అన్నారు సిన్హా. అమేథీ కూడా దశాబ్దాల పాటు అభివృద్ధికి నోచుకోలేదని, అందుకే రాహుల్ చివరకు ఆ నియోజకవర్గాన్ని కూడా వదిలి వెళ్లాల్సి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు ప్రియాంక గాంధీ కూడా భవిష్యత్తులో దిల్లీకి దగ్గరగా మరో సురక్షితమైన నియోజకవర్గం దొరికితే వయనాడ్‌ను వదిలేస్తారని ఆరోపించారు. పర్యావరణం పరంగా అత్యంత సున్నితమైన ప్రాంతమైన వయనాడ్‌లో కొండ చరియల ప్రమాదాల్ని తగ్గించేందుకు రాహుల్ గాంధీ ఎంపీగా ఉన్న సమయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని బీజేపీ ప్రశ్నించింది. 2019 నుంచి 2024 వరకు ఎంపీగా ఉన్నా పర్యావరణ పరిరక్షణ, విపత్తు నివారణ చర్యల విషయంలో గాంధీ కుటుంబం విఫలమైందని విమర్శించింది.

### 'మోదీ ప్రతిష్ఠ పెంచుతుంటే రాహుల్ కుట్రలు చేస్తున్నారు'- సంబిత్ పాత్రా

మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల చేపట్టిన విదేశీ పర్యటనలతో భారత్‌కు దౌత్య పరంగా గొప్ప విజయాల్ని తీసుకొచ్చారని బీజేపీ ప్రశంసించింది. ఇదే సమయంలో విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీపై విమర్శలు చేసింది. బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా మాట్లాడుతూ- ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ద్వారా భారత ప్రతిష్ఠను మరింత పెంచారని అన్నారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో స్వయంగా మోదీ విధానాల్ని అనుసరిస్తున్నానని చెప్పడం, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ భారతదేశంలో మోదీ నాయకత్వంలో వచ్చిన మార్పుల్ని ప్రశంసించడం వంటి అంశాల్ని సంబిత్ పాత్రా ప్రస్తావించారు. అంతర్జాతీయ వేదికపై భారత్‌కు గౌరవం మరింత పెరిగిందని, పలు దేశాలతో సంబంధాలు బలోపేతం అయ్యాయని అన్నారు. 'ప్రధాని మోదీ దేశానికి విజయాల్ని తీసుకొచ్చారు. ఇదే సమయంలో విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ మూసివేసిన గదుల్లో దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారేమో?' అంటూ సంబిత్ పాత్రా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జులై 10న ప్రయాగ్ రాజ్‌లో జరగాల్సిన రాహుల్ గాంధీ కార్యక్రమం వాయిదా పడిందని, పట్నాలోని మరో కార్యక్రమం కూడా రద్దైందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన లండన్, ఐస్‌లాండ్, జర్మనీ వంటి దేశాల్లో పర్యటిస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ఫలితాల్ని చూసి దేశ ప్రజలు గర్విస్తున్నారని, ప్రతిపక్షాలు కూడా వాటిని గుర్తించాలని సంబిత్ పాత్రా సూచించారు.

# ఆ రెండు పార్టీలు 'రక్త కన్నీరు' నాగభూషణాన్ని మించి జీవిస్తున్నాయి..

మొదటి పేజి తరువాయి

**రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని నీళ్ల పాల్జేసిందని ఆరోపించారు.**

**కాళేశ్వరాన్ని కాంగ్రెస్ కోమాలోకి నెట్టింది..**



ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ సర్కార్ కాళేశ్వరాన్ని కోమాలోకి నెట్టిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీల పాపాలకు తెలంగాణ రైతన్నలే బలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేతకానితనాన్ని ఎన్డీఎస్ఏపై నెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. డ్యామ్ సేఫ్టీ యాక్ట్-2021 ప్రకారం బ్యారేజీల యజమాని తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ కమిటీలు సలహాలు మాత్రమే ఇస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.

### బ్యారేజీ మరమ్మతులు చేయాల్సింది కాంగ్రెస్ సర్కార్‌నే

బ్యారేజీ మరమ్మతు పనులు చేయాల్సింది కాంగ్రెస్ సర్కార్‌నే...బాధ్యత వహించాల్సింది కూడా ఈ ప్రభుత్వానిదేనని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇప్పటికే మూడుసార్లు నివేదిక ఇచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదు? అని ప్రశ్నించారు. పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని పదేపదే చెప్పినా ఎందుకు పెడచెవిన పెడుతున్నారు? అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ సర్కార్ చేతగానితనాన్ని కేంద్రంపై నెట్టడం కాంగ్రెస్ సర్కార్‌కు అలవాటుగా మారిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని, బాధ్యులను జైల్లో వేస్తామని గతంలో కాంగ్రెస్ ప్రకటించలేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. అధికారంలోకి వచ్చాక రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరపకుండా రూ.9 వేల కోట్ల అవినీతిపై విచారణకే పరిమితమైంది నిజం కాదా? అని నిలదీశారు. ఆ కేసులో సూత్రధారులను అరెస్ట్ చేసి జైల్లో వేయకుండా సీబీఐ దర్యాప్తు చేయాలంటూ కేంద్రంపై రుద్ది తప్పుకున్నది నిజం కాదా? అని అడిగారు. కాళేశ్వరంపై విజిలెన్స్ నివేదిక ఇస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని బండి సంజయ్ ప్రశ్నించారు.

### విజిలెన్స్ నివేదికను బయటపెట్టే దమ్ముందా?..

అసలు విజిలెన్స్ నివేదికను బయటపెట్టే దమ్ముందా? అని బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలను రేవంత్‌రెడ్డి మోయడం వెనుక మతలబు ఏమిటి? అని నిలదీశారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం మరమ్మతుల విషయంలోనూ రెండున్నరేళ్లు జాప్యం చేసింది మీరు కదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల నుంచి ఒత్తిడి వస్తుంటే చర్చను దారి మళ్లించేందుకు ఎన్డీఎస్ఏకు అప్పగిస్తామంటూ కేంద్రంపై నెట్టాలని చూస్తున్నారని ఆగ్రహించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతి, నిర్లక్ష్యం, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతో గోదావరి జలాలను తెలంగాణ ప్రజలు వినియోగించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా రాజకీయ డ్రామాలు పక్కనపెట్టాలని హితవు పలికారు. ఎన్డీఎస్ఏ సిఫార్సులను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ బలికాక తప్పదని బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు.

### గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుడు

## రాము నాయక్‌కు ఘనంగా వీడ్కోలు



ఆసిఫాబాద్: కాగజ్‌నగర్ మండలం గిరిజన సంక్షేమ శాఖలో పీజీ హెచ్‌ఎం (ప్యానల్ గ్రేడ్ ప్రధానోపాధ్యాయుడు)గా సేవలు అందించి ఆదివారం పదవీ విరమణ చేసిన కున్సోత్ రాము నాయక్‌కు కాగజ్‌నగర్‌లోని బంధన్ ఫంక్షన్ హాల్‌లో టి ఎస్ టి డబ్ల్యూ టి యు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందించారు. మారుమూల ఐటీడీఏ ప్రాంతాల్లో సుదీర్ఘకాలం సేవలందించిన రాము నాయక్, సంఘం బాధ్యుడిగానూ, ఉపాధ్యాయుడిగానూ సహోద్యోగుల మన్ననలు పొందారని టి ఎస్ టి డబ్ల్యూ టి యు జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ కార్యక్రమంలో తెలిపారు. రిటైర్మెంట్ తర్వాత జీవితం ఆరోగ్యంగా, కుటుంబంతో సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. టి ఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.అశోక్ మాట్లాడుతూ, ఉత్తమ ఉపాధ్యాయుడిగా గిరిజన సంక్షేమ శాఖకు సేవలందించడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పవర్ లింబారావ్, రాథోడ్ సురేష్, కన్నయ్య, జిల్లా కోశాధికారి కూడ్మేత అనంత్, కార్యదర్శులు కోర్వేత మనోహర్, కుమురం మాధవరావు, సీఆర్టీ సంఘం జిల్లా నేతలు కొమరల్లి శంకర్, జర్పుల విజేష్, మధు, ప్రవీణ్ పాల్గొన్నారు.

### మున్నూరు కాపు సంఘం

## కమ్యూనిటీ హాళ్ల కోసం ఎమ్మెల్సీకి వినతి



ఆసిఫాబాద్ : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లో మున్నూరు కాపు సంఘం (పటేల్స్) కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ దండే విఠల్‌కు వినతిపత్రం అందించారు. కాగజ్‌నగర్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో సంఘ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాల్లో ఒక్కో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 20 గుంటల చొప్పున స్థలం కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. సంఘ సమావేశాలు, సామాజిక, సాంస్కృతిక, విద్యా, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ఈ హాళ్లు అవసరమని అందులో వివరించారు. ఎమ్మెల్సీ నిధులు లేదా ప్రభుత్వ పథకాల ద్వారా నిర్మాణ నిధులు మంజూరు చేయాలని కోరారు

## చింతగూడ దళితవాడలో ఇంటింటి సర్వే

### మౌలిక సమస్యల పరిష్కారానికి డిమాండ్



ఆసిఫాబాద్ : కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చింతగూడ గ్రామంలోని దళితవాడలో ఇంటింటి సర్వే నిర్వహించి, గ్రామ ప్రజల సమస్యలను నమోదు చేశారు.సర్వేలో పలు కీలక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. వాడలోని చాలా కుటుంబాలు ఇప్పటికీ పెంకుటిళ్లలో నివసిస్తుండగా, అర్హులైన వారిలో ముగ్గురికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, వీధి దీపాలు వెలగకపోవడం, మరుగుదొడ్ల కొరత వంటి ఇబ్బందులు ఉన్నాయి. గ్రామంలో శ్మశానవాటిక లేకపోవడంతో సొంత పెరళ్లు, పొలాల్లోనే అంత్యక్రియలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇళ్ల కొరత వల్ల ఒక్కో ఇంట్లో నాలుగైదు కుటుంబాలు నివసిస్తున్నాయని, ఉపాధి హామీ జాబ్ కార్డులు అందరికీ లేవని, ఉన్నవారికి కూడా పనులు సక్రమంగా దొరకడం లేదని గ్రామస్థులు తెలిపారు.శ్మశానవాటిక ఏర్పాటు, సీసీ రోడ్లు-డ్రైనేజీలు-వీధిదీపాల వంటి మౌలిక వసతులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, వృద్ధులు -వితంతువులు -వికలాంగులకు పింఛన్లు వెంటనే అందించాలని గ్రామ ప్రజలు కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముంజం ఆనంద్ కుమార్, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాగునీటి సమస్యతో సహా దళితవాడలోని అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో గ్రామ ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

### రోడ్డు ప్రమాద బాధితుడు ఆదిత్యను

## పరామర్శించిన ఎమ్మెల్యే హరీష్ బాబు



హైదరాబాద్:జూలై 12: వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాగజ్‌నగర్‌కు చెందిన యువకుడు ఎకారే ఆదిత్యను సిర్పూర్ శాసనసభ్యుడు డా.పాల్వాయి హరీష్ బాబు పరామర్శించారు.ప్రమాదంలో ఆదిత్యకు తలకు గాయం కావడంతో పాటు తుంటి ఎముక విరిగి, కాలుకు తీవ్ర గాయమైంది. దీంతో ఎమ్మెల్యే హరీష్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని ఆదిత్యను నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు.ప్రభుత్వ సహకారంతో ఆదిత్యకు ఉచిత వైద్యం అందిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు.

## సిర్పూర్‌లో రేషన్ బియ్యం అక్రమ రవాణా పట్టివేత

### 6.20 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం



సిర్పూర్ : (టి) రేషన్ కార్డుదారుల నుంచి సేకరించిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముఠాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాజ్‌కుమార్ పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో సిర్పూర్ (టి) మండలం టోంకిని రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టగా, రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఒక ఆటోతో పాటు మూడు ద్విచక్ర వాహనాలను అధికారులు సీజ్ చేశారు. వీటిలో 15 బస్తాల్లో సుమారు 6.20 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమైంది.ఈ అక్రమ రవాణాలో చంకపురే రమేష్ 1.3 క్వింటాళు ,, బోర్కుటే సుభాష్ 1.3 క్వింటాళ్లు, ఎండి. ఇక్బాల్ తన ఆటోలో 2.6 క్వింటాళ్లు, కిర్మరే సుదర్శన్ 1 క్వింటాల్ చొప్పున బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుబడ్డారు. వీరు నలుగురిపై అధికారులు కేసులు నమోదు చేశారు.

# గౌడ హక్కుల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) రాష్ట్ర వి కేసరి ఆంజనేయులు గౌడ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ (మోకు దెబ్బ)స్తృత స్థాయి సమావేశం హుస్నాబాద్‌లో ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో గౌడ నాయకులు, గీత కార్మికులు, సంఘ ప్రతినిధులు హాజరై గౌడ సమాజ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, గౌడ జాతి హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గీత కార్మికులకు వెంటనే టీసీస్ , టీ ప్ టీ లైసెన్సులు జారీ చేయాలని, దరఖాస్తు చేసుకున్న వారికి 30 రోజుల్లోగా లైసెన్సులు మంజూరు చేసే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మద్యం (బ్రాండీ) దుకాణాల్లో 50 శాతం లైసెన్సులను గౌడ సమాజానికి కేటాయించాలని, జి.ఓ. నెం.560ను పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రతి గ్రామంలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి తాటి, ఈత, గిరక తాటి, ఖర్జూర వనాలను అభివృద్ధి చేయాలని కోరారు. గీత కార్పొరేషన్ అభివృద్ధికి రూ.5,000 కోట్లు కేటాయించాలని, తాటి చెట్లు ఎక్కడానికి ఆధునిక భద్రతా పరికరాలు ఉచితంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. కల్లు, నీరాను మద్యంగా కాకుండా సహజ ఆహార పానీయాలుగా గుర్తించి, ఎక్సైజ్ శాఖ పరిధి నుంచి తొలగించి ఆహార ప్రాసెసింగ్ & పానీయాల (ఫుడ్ ప్రాసెసింగ్ & బేవరేజెస్ ) శాఖ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులపై పోలీసు, ఎక్సైజ్ శాఖల వేధింపులను పూర్తిగా నిలిపివేయాలని కోరారు. గీత కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద ఎక్స్‌గ్రేషియా, బీమా, పెన్షన్ మరియు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని, నీరా పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించి గౌడ యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లాను "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా"గా ప్రకటించాలని కోరారు. "మా జనాభా ఎంతైతే... మా వాటా అంతే" అనే సూత్రంతో చట్టసభలు, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో గౌడ సమాజానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, జిల్లా కమిటీలను బలోపేతం చేసి గౌడ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్, సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్. రాష్ట్ర జాతీయ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ గౌడ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు జువ్వాజి అనిల్ గౌడ్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్. అనంతుల రమేష్ గౌడ్. ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్, అధికార ప్రతినిధి తాళ్ల శ్రీనివాస్ గౌడ్, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కొంద్ర మనోహర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ శంకర్ గౌడ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దుర్గం రాజేషం గౌడ్ తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు, గీత కార్మికులు మరియు గౌడ సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో

## పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



ఆసిఫాబాద్: : ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూర్‌లో ఇందిరమ్మ గృహ పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకున్న నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అజ్మీర శ్యాం నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన దంపతులకు ఆత్రం సుగుణక్క శుభాకాంక్షలు తెలియజేసి, నూతన వస్త్రాలు అందజేసి సత్కరించారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆమె తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా భాయ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గాదెవేణి మల్లేష్, మార్కెట్ డైరెక్టర్ జక్కన్న, కౌన్సిలర్ జాడి వినోద్, ఈదులవాడ సర్పంచ్ కళ్యాణి సతీష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఇంటింటికీ SI= సర్వే.. నాయకపుగూడలో

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు శ్రీకారం



తిర్యాని : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం నాయకపుగూడ గ్రామ పంచాయతీలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సర్పంచ్ ఎదుల సుమలతశ్రీనివాస్, ఉపసర్పంచ్ పవన్ నంద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓ మమతతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే వారు, మార్పులుచేర్పులు చేసుకోవాల్సిన వారు, వివరాలు సరిచేసుకోవాల్సిన అర్హుల నుంచి అవసరమైన ా×= ఫారమ్‌లను సేకరించారు. ఓటరు జాబితా పూర్తిగా, ఖచ్చితంగా ఉండేందుకు ప్రతి అర్హులైన ఓటరు సకాలంలో తమ వివరాలను సమర్పించాలని సర్పంచ్ ఎదుల సుమలత కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

### మందమర్రిలో కుంగ్ ఫు బెల్ట్ పరీక్షలు ..

## విద్యార్థుల్లో ఉత్సాహం





మందమర్రి,: మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సింగరేణి హైస్కూల్ మైదానంలో ఆదివారం కుంగ్ ఫు విద్యార్థుల కోసం బెల్ట్ ఎగ్జామినేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాస్టర్ జెట్టి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి బెల్ట్ పరీక్షల్లో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి పట్టణ ఏఎస్ఐ మిలన్ కుమార్, కుంగ్ ఫు సీనియర్ మాస్టర్లు హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎల్లో, గ్రీన్, మెరూన్ బెల్టులతో పాటు సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ కంటేశ్వర్, అసిస్టెంట్ మాస్టర్ హరికృష్ణ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే కుంగ్ ఫు నేర్చుకోవడం వల్ల శారీరక, మానసిక దృఢత్వం పెంపొందడంతో పాటు ఆపద సమయంలో ఆత్మరక్షణకు అవసరమైన నైపుణ్యాలు అలవడతాయని అన్నారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు చదువులోనూ చురుకుగా రాణిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్లు రాజేష్, శ్రీనివాస్, టి. రవి, చందు, శ్రీనివాస్, శ్రీధర్, ప్రభాకర్, ఎంఎల్ రవి, విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఎందువలన అంటే.. జానకమ్మ దైవ ఘటన



జానకమ్మ ఎనభై ఎనిమిదేండ్ల జీవనయానంలో అరవై ఏండ్ల గాన జీవనయానం. యాభై వేల పాటలు. పాడిన పాటలను సంవత్సరాలతో భాగిస్తే రోజుకు కనీసం రెండు, మూడు పాటలు. జానకమ్మ రోజుకు ఐదారు పాటలు రికార్డింగ్ చేసిన సందర్భాలు కచ్చితంగా ఉండే ఉంటాయి. లేకపోతే ఒక జీవిత కాలంలో అన్ని పాటలు పాడడం సాధ్యం కాదు. ఇరవై భాషల్లో వేల పాటల వేవేల అందాలను విని ఆనందించాలే కానీఁడ మాటలతో చెప్తే అర్థమయ్యేది కాదు. గొంతులో పసిపిల్లల బోసి నవ్వులను, గానంలో అమృతాన్ని, రాగంలో తీయదనాన్ని నింపుకొన్న ఆమె మృతికి నివాళిగా రెండు, మూడు పాటలను నెమరువేసుకుందాం. ఒకటి- జానకమ్మ గొంతుముందు పోటీ పడలేక ఓడిపోయిన నాదస్వరం. రెండు- గోవుల్లు తెల్లన- గోపెమ్మ నల్లనయిఁడ జానకమ్మ గొంతు చల్లిన గోధూళి ఎర్రని స్వరార్ణవ అరుణారుణ వర్ణాలు. మూడు- కులమే లేని గోకులంలో అనురాగకులం. జానకమ్మ 1938 ఏప్రిల్ 23న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా రేపల్లెలో జన్మించినప్పటికీ ఆమె బాల్యం, సంగీత సాధన ఎక్కువగా తెలంగాణలోనే సాగాయి. ఆమె చిన్నతనంలోనే వారి కుటుంబం నాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్లకు తరలివచ్చింది. 1940ల చివరి నుంచి 1950ల మధ్య కాలం వరకు ఆమె సిరిసిల్లలోనే పెరిగారు. అక్కడే తన పదేండ్ల ప్రాయంలో (1948 ప్రాంతాల్లో) నాథుని సద్గురుస్వామి గురువు దగ్గర శాస్త్రీయ సంగీతంలోని ప్రాథమిక పాఠాలు నేర్చుకొన్నారు. మనిషి గొంతుకు కొన్ని పరిమితులుంటాయి. కొన్ని అనుకూలతలుంటాయి. సంగీత వాయిద్య పరికరాలకు కొన్ని పరిమితులుంటాయి. కొన్ని అనుకూలతలుంటాయి. అలాగే ఎంత గొప్ప వాయిద్య పరికరమైనా మనిషిలా పాడలేదు. వీణ, వయోలిన్, నాదస్వరంలా మనిషి పాడలేడు. దేని గొప్ప దానిదే. దేని అందం దానిదే. కానీ జానకమ్మ 1962లో మొదట తమిళంలో, తర్వాత తెలుగులో పాడిన నీ లీల పాడెద దేవా! అనే పాట నాదస్వరంతో పోటీ పడ్డ అరుదైన పాట. గొప్ప ప్రయత్నం. ప్రయోగం. ప్రమోదం. ఆ మాటకొస్తే సకల భారతీయ పాటల్లో ఇప్పటిదాకా రికార్డయిన కొన్ని లక్షల సినిమా పాటల్లో ఇదొక మెరుపు. గిలిగింత. పులకింత. ఇందులో జానకమ్మ అచ్చు నాదస్వరంలాగే

### పాడడంతో ఆ మేళం మొదట ఆశ్చర్యపోయింది.

తర్వాత పొంగిపోయింది. ఆపై జానకమ్మ గొంతులో ఒదిగిపోయింది. చివరకు తనను తాను మరచిపోయి జానకమ్మగా మారిపోయింది. ఇలాంటి ఆలోచన చేసిన ఆ సినిమా దర్శకుడికి, పాట రాసిన రచయితకు, పాటకు బాణీ కట్టిన సంగీత దర్శకుడికి, ప్రత్యేకించి తన ఊపిరినంతా ఊది ఆ నాదస్వరానికి ప్రాణం పోసిన నాదస్వర సంగీతజ్ఞుడికి లోకం ఎల్లకాలం రుణపడి ఉండాలి. (చిత్రం- మురిపించే మువ్వలు; సంగీతం- ఎస్.ఎం.సుబ్బయ్య నాయుడు;. గీతరచయిత- ఆరుద్ర; దర్శకుడు- ఎం.వి.రామన్). మాటల్లో చెప్పలేని మాధుర్యమది. చెవులున్నందుకు వినాలి- అంతే. బహుశా ఆమె గొంతులో ఉన్న ప్రత్యేకత ఆ సందర్భానికి అలా ప్రాకృతికంగా కుదిరిందని ఆమె పాదాలకు ఒక నమస్కారం పెట్టిఁడ ఆ నాదస్వర లీలను ఒక లీలగాఁడ లాలిగాఁడ తరతరాలుగా వింటూ ఉండడం ఒక్కటే మనం ఆమెకు ఇవ్వదగ్గ నిజమైన నివాళి. కళా తపస్వి విశ్వనాథ్ దృశ్యకావ్యం సప్తపది. వేటూరి రచన. కేవీ మహదేవన్ సంగీతం. బాలుతో కలిసి జానకమ్మ గానం. సందర్భం- కులాలు, వర్ణాలు అన్నీ మనం కల్పించుకొన్నవే. మనుషులంతా ఒక్కటే అనే పరమోన్నత సందేశం. ఇలాంటప్పుడు వేటూరి సందర్భాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిపోతారు. ఏ వర్ణం? ఏ కులం? అంటుంటే గోకులం ఘొల్లుమని నవ్వి.. మాధవుడు, యాదవుడు మా కులమేలెమ్మని చెప్తుంటేఁడ ఏ సప్తపదికి ఏ అడుగులు ఎలా పడాలో, ఆ పడే అడుగులకు ఏ పదాలు పాడాలో తెలిసినవాడు వేటూరి. ఆయన రాస్తే రాశారు కానీఁడ అందులో ఆవుల మంద వెంట ఉన్నది మూడు పాత్రలు. ఒక పెద్దాయన. ఒకబ్బాయి. ఒక చంటి పిల్లాడు. అబ్బాయికి, చంటి పిల్లాడికి జానకమ్మ పాడారు. గోపబాలుడు అమాయకంగా అడిగే సకలవర్ణ సందేహాలను సకల ప్రపంచం తరపున జానకమ్మ అమాయకంగా అడిగే తీరు.. న భూతో.. న భవిష్యతి. పాటలో పెద్దాయన గొంతు బాలుది. ఒక పాటలోనే జానకమ్మ రెండు గొంతుల వైవిధ్యం కర్ణామృతం. ఎందుకుండవ్? ఏమో? లాంటి పసి ప్రశ్నల ముద్దు ముద్దు మాటల జానకమ్మఁడ ఇలా ఎన్ని వేల పాటల్లో ముద్దులు మూటగట్టి ఇచ్చారో లెక్కగడితే అదో పెద్ద ముద్దు మాటల చర్చ. ఆమె పెదవి పలికితే గేయాలు. మన గుండె గొంతుల్లో నిండే పాటలు. ఆకాశం ఏనాటిదో అనురాగం ఆనాటిది. జానకమ్మ అను రాగం ఏనాటిదోఁడ మన ఆనందం ఆనాటిది. అది మొన్నటిది. నిన్నటిది. ఈరోజుది. రేపటిది. వినేవారికి ఎప్పటిదీ. అది అనగల రాగమై తొలుత వీనులలరించిఁడ అనలేని రాగమై మరలా వినిపించిఁడ మరులే కురిపించే జీవన రాగం. బృందావన గీతం. జానకమ్మ గొంతు ఎప్పటికీ శైశవం దాటకుండా అలా ముద్దుముద్దుగా ఉండిపోయింది

### నకిలీ 'బనారసీ' చీరల ముప్పు- కోట్ల వ్యాపారం

## జరుగుతున్నా ఉపాధి కోల్పోతున్న లక్షలాది నేత కార్మికులు!

**నకిలీ బనారస్ చీరలతో తీవ్రంగా దెబ్బతిన్న అసలైన చీరల మార్కెట్- ఉపాధి కోల్పోయిన 4 లక్షల మంది వరకు నేత కార్మికులు- ఒరిజినల్ బ్రాండ్‌కు క్యూఆర్ కోడ్ వ్యవస్థ తీసుకురావాలని విజ్ఞప్తి**

ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన వారణాసిలోని బనారసీ పట్టు చీరల పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశ విదేశాల నుంచి లక్షలాది మంది బనారసీ చీరల్ని కొనుగోలు చేస్తున్నప్పటికీ వాటిని నేసే నేత కార్మికుల జీవితాలు మాత్రం దయనీయంగా మారాయి. కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నా క్షేత్రస్థాయిలో నేతన్నల బతుకులు మాత్రం ఛిద్రమవుతున్నాయి. ఈ రంగంలో నకిలీ బనారసీ చీరల మార్కెట్ విస్తరించడంతో అసలైన బనారస్ చీరలకు డిమాండ్ తగ్గి వేలాది, లక్షలాది కుటుంబాలు జీవనోపాధిని కోల్పోతున్నాయి. వారణాసి టెక్స్‌టైల్ పరిశ్రమలోని చీకటి కోణాన్ని, నేతన్నల కన్నీటి గాథలు ఈటీవీ భారత్ తీసుకొచ్చింది. వారణాసిలోని సరయ్యా, జలాలిపురా, లోహ్తా, కాటన్ మిల్ వంటి ప్రాంతాలు ఒకప్పుడు బనారసీ చీరల తయారీకి ప్రధాన కేంద్రాలుగా ఉండేవి. వేల సంఖ్యలో పవర్‌లూమ్ యంత్రాలు నిరంతరం పనిచేస్తూ ఉండేవి. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పరిశ్రమకు చెందిన వర్గాల అంచనా ప్రకారం సుమారు 50 వేల నుంచి 60 వేల వరకు పవర్‌లూమ్ యంత్రాలు పనిచేయకుండా నిలిచిపోయాయి. దీంతో 4 లక్షల మందికిపైగా నేత కార్మికులు తమ సంప్రదాయ వృత్తిని వదిలి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం లేదా ఇతర చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

### నకిలీ బనారసీ చీరలే అసలు సమస్య

ఈటీవీ భారత్ దీనికి సమాధానాలు తెలుసుకునే ప్రయత్నంలో అసలు కారణం బయటపడింది. అదే బనారసీ చీరల ఫేక్ మార్కెట్. అవును నేత కార్మికులు, వ్యాపార సంఘాల ప్రతినిధుల అభిప్రాయం ప్రకారం పరిశ్రమ సంక్షోభానికి ప్రధాన కారణం నకిలీ బనారసీ చీరల విక్రయమే. సూరత్ సహా ఇతర రాష్ట్రాల్లో తయారయ్యే నకిలీ చీరలను బనారసీ చీరలుగా చలామణీ చేస్తున్నారు. రూపంలో ఈ నకిలీ చీరలు అసలైన వాటిని పోలి ఉండటంతో వినియోగదారులు తేడా గుర్తించలేక మోసపోతున్నారు. ఇలా మార్కెట్లో నకిలీల హవా పెరగడంతో కష్టపడి నేసిన అసలైన బనారసీ చీరలకు సరైన ధర దక్కడం లేదు. నకిలీ చీరల ముప్పుతో పాటు విద్యుత్ ఛార్జీలు, ముడి సరుకుల ధరలు పెరగడం కూడా నేత కార్మికుల్ని కోలుకోకుండా దెబ్బతీస్తోంది. ఒకప్పుడు చీరలు నేస్తూ కుటుంబాల్ని పోషించిన అనేక మంది ఇప్పుడు పొట్టకూటి కోసం ఇతర వృత్తుల వైపు

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815